నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

మంగళవారం 19 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 19, 2023
JANAGAON
పేజీలు : 8
PAGES




8లో

మహబూబాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

# మేం బతికేదెట్ల..?

'ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో మా బతుకుదెరువు పోయింది.. వేలాది మంది జీవితాలు ఆగమవుతున్నయ్.. మేం ఎట్లా బతకాలె' అంటూ ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబాబాద్, జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయాచోట్ల ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటోల మీదనే ఆధారపడిన తమ ఉపాధిపై మహాలక్ష్మి పథకంతో దెబ్బ పడిందని, రోజు వారీగా ఆటోలు నడువక ఆర్థికంగా చితికిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు భరోసా కల్పించేలా సర్కారు చర్యలు తీసుకోవాలని కోరారు.

*- మహబూబాబాద్ రూరల్/ జనగామ చౌరస్తా*

**మహాలక్ష్మి పథకంతో మా జీవితాలు ఆగం**

- మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో ఉపాధి కోల్పోతున్నాం
- ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి
- గళమెత్తిన ఆటోడ్రైవర్లు
- జనగామ, మహబూబాబాద్‌లో నిరసనలు



మెగా జాబ్‌మేళాలో పాల్గొన్న ఉద్యోగార్థులు

**ఉద్యోగార్థులతో జాతరను తలపించిన మడికొండ ఐటీ పార్క్**

# మెగా జాబ్‌మేళాకు 10వేల మంది..

- పాల్గొన్న 36 కంపెనీలు.. సుమారు 1500 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు
- త్వరలో మరిన్ని నిర్వహిస్తాం : క్వాడ్రంట్ సీఈవో వంశీరెడ్డి
- హాజరైన ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి

మధ్య పేజీలో

మడికొండ ఐటీ పార్క్‌లో సోమవారం జరిగిన కొలువు జాతరకు యువత పోటెత్తింది. ఇక్కడి క్వాడ్రంట్ ఐటీ సొల్యూషన్స్‌లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాలో 36 కంపెనీలు పాల్గొని సుమారు 1500 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించాయి. వివిధ జిల్లాల నుంచి సుమారు 10వేల మంది ఉద్యోగార్థులు తరలివచ్చారు. మేళాను వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని, 6800మందిని ఇంటర్వ్యూ చేశామని, త్వరలో మరిన్ని మేళాలు నిర్వహిస్తామని క్వాడ్రంట్ సీఈవో వంశీరెడ్డి తెలిపారు.

*- మడికొండ, డిసెంబర్ 18*



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

- రానున్న స్థానిక సంస్థలకు ఇప్పటి నుంచే సంసిద్ధంగాఉండాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

8

## సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా..

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
- ఇప్పటికే నీలిమ ఆస్పత్రిలో రూ. 60 లక్షల వైద్యం అందించా
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

8



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

## యువతకు ఉపాధి చూపిస్తాం

- వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క
- ములుగులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- రామప్ప ఆలయంలో 'ప్రసాద్' ప్రాజెక్టు పనుల పరిశీలన

8



ములుగులో బాలసదనం భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క



## అన్నదాతల కన్నెర్ర

మార్కెట్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

- ధాన్యం ధర తగ్గించారని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన
- ఒకరిద్దరు రైతులకే గరిష్ఠ ధర ఇస్తున్నారని ఆగ్రహం
- వ్యాపారులు కుమ్మక్కై ధర తగ్గించారని ఆరోపణ
- నేడు మార్కెట్‌కు సెలవు
- ఒకే రోజు 43వేల బస్తాల ధాన్యం రాక

2

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

- రాజకీయాల్లో గెలుపోటములు సహజం
- బీఆర్‌ఎస్ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- వచ్చే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

8



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి